ఖాదీ వస్త్రాలపై 40 శాతం ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, అక్టోబర్ 1: గాంధీ జయంతి, దసరా, దీపావళి పండుగల సందర్భంగా జిల్లా కేంద్రంలోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఖాదీ వస్త్రాలు 40 శాతం ప్రత్యేక తగ్గింపు ధరకు లభిస్తాయని సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. సోమవారం నుంచి నవంబర్ 15 వరకు ఈ తగ్గింపు ఉంటుందని, ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని ఖాదీ భవన్ మేనేజర్ వీ భిక్షపతి కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

LAND FOR SALE

★మొగ్దుంపూర్‌లో 9.5 గుంటల భూమి అమ్మబడును. కరీంనగర్ to పెద్దపల్లి హైవే నుండి 500 మీ. గుంట 5 లక్షలు. 9989126840.
NT-310239

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

రామడుగు మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్‌డీవో శ్రీలత

ఉత్సాహంగా 'స్వచ్ఛతా హీ సేవా'

- ఎస్‌యూతో పాటు వివిధ గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమాలు
- స్వచ్ఛందంగా పాల్గొన్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 1: జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా సాగింది. జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యాలయ ఆవరణలో ఉదయం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ సంకషాల మల్లేశ్ ప్రారంభించారు. 100 మంది వలంటీర్లు పాల్గొని విశ్వవిద్యాలయ ఆవరణలోని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. అలాగే ఎస్‌యూ ఆవరణలో అమృత్ కలశ యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ కే శ్రీవాణి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కే తిరుపతి, డీ విజయ్ కుమార్, ఎన్సారార్ కళాశాల యూనిట్ -4 ప్రోగ్రాం ఆఫీసర్ బీ సురేశ్ కుమార్, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

రామడుగులో..

రామడుగు, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గంటపాటు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ కలిగేటి కవిత, డీఆర్డీవో శ్రీలత, డీపీవో వీర బుచ్చయ్య హాజరై స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాజగన్, ఎంపీడీవో భాస్కరరావు, స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధి రమేశ్, యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి, క్లస్టర్ ఫెసిలిటేటర్ తాళ్ల వెంకటేశ్, ఏపీఎం ప్రభాకర్, ఏపీవో రాధ, పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుమ్మనపల్లిలో ర్యాలీ తీస్తున్న సర్పంచ్, పాలకవర్గం

తుమ్మనపల్లిలో..

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి, ప్రధాన రహదారులు శుభ్రం చేశారు. వీధుల్లో పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గూడూరి ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుష్మారెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మాధవరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త శ్రమదానం

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 1: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త నలుబాల వేణగోపాల్ ఆదివారం శ్రమదానం చేశారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కేసీక్యాంప్‌లో గల గాంధీవిగ్రహం వద్ద చెత్తాచెదారం తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. విగ్రహాన్ని నీటితో కడిగారు. గాంధీ విగ్రహం ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

'భారత ఆర్థిక చరిత్ర'పై అవగాహన

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 1: జిల్లా కేంద్రంలోని ఫిలిమ్ భవన్‌లో తెలంగాణ రచయితల వేదిక(తెరవే)ఆధ్వర్యంలో 'భారత ఆర్థిక చరిత్ర' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన స్వతంత్ర పరిశీధకుడు ఎస్ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ, పెట్టుబడి, శ్రామికుడికి సరిహద్దులుండవని, కష్టజీవుల వేర్లను పెట్టుబడిదారుడు తుంచి వేస్తూ ఉంటాడని అభివర్ణించారు. సదస్సు ప్రారంభంలో హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటం వద్ద అంజలి ఘటించారు. అనంతరం కార్ల్ క్లాట్స్కీ రచించిన 'వ్యవసాయ సమస్య' పుస్తకాన్ని ఎన్సారార్ డిగ్రీ, పీజీ కళాశాల ఆచార్యులు డాక్టర్ కే రాజేంద్రం, విశాఖ వర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కందుకూరి అంజయ్య, నవీన్‌కుమార్, విశ్రాంత ఎంఈవో వీరగోని పెంటయ్య, జీ రవీంద్రనాథ్, చైతన్య, కనకం శ్రీనివాస్, నగునూరి శేఖర్, కూకట్ల తిరుపతి, దామరకుంట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెసోనెన్స్ కోటా ఇనిస్టిట్యూట్ ఫ్రెషర్స్ పార్టీ

కార్పొరేషన్/ కమాన్ చౌరస్తా, అక్టోబర్ 1: నగరంలోని కొండా సత్యలక్ష్మి గార్డెన్‌లో ఆదివారం రెసోనెన్స్ కోటా ఐఐటీ, నీట్, జేఈఈ ఇనిస్టిట్యూట్ ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ, ఐఐటీ, ఎన్ఐటీ, నీట్, జేఈఈ లాంటి విద్యా సంస్థల్లో సీటు సాధించిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలనే ఉద్దేశంతో ఇలాంటి గొప్ప సంస్థను స్థాపించడం అభినందనీయమన్నారు. ప్రతి జిల్లాకో ప్రభుత్వ వైద్య కళాశాల నెలకొల్పిన సీఎం కేసీఆర్‌కు విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఎస్వీజేసీ'లో ఘనంగా ఫ్రెషర్స్ డే

ఫ్రెషర్స్ డే వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 1: జిల్లా కేంద్రంలోని ఎస్వీజేసీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. నృత్యాలు, నాటికలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కరాటే ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల యాజమాన్యం బాధ్యులు మహిపాల్, వరప్రసాద్, రామిరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి హాజరై, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

ఎమ్మెల్యే పరామర్శ

గంగాధర, అక్టోబర్ 1 : మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన పెరుమల్ల ఇసాక్ ఇటీవల కరెంట్ షాక్‌తో తీవ్రంగా గాయపడగా, ఆదివారం అతడిని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇసాక్‌కు ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇక్కడ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి, నాయకులు గుజ్జుల బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్సారార్ ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లకు అభినందనలు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 1: కరీంనగర్ జిల్లా ఓటరు నమోదుకు సంబంధించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి స్వీప్ వీధి నాటక పోటీల్లో ఎన్సారార్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాసాల వరప్రసాద్ సారథ్యంలో వలంటీర్లు బీ సురేశ్ బృందం అత్యుత్తమ ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి చేతుల మీదుగా రూ. 5 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందుకొని ఈ నెల 5న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అంతే కాకుండా హిందీ భాషలో వలంటీర్లు ముజుతబ బృందం, పాటలు, కవితల పోటీల్లో బీ సురేశ్, అనూష, అస్మా జబీన్ తదితరులు ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ కే.రామకృష్ణ, అధ్యాపక బృందం విజేతలుగా నిలిచిన వలంటీర్లు, ఇందుకు కృషి చేసిన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాసాల వరప్రసాద్‌ను అభినందించారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

విద్యానగర్, అక్టోబర్ 1: కరీంనగర్‌లోని వాసవీ వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పాటలు, భజనలు, ఆటల పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి వృద్ధాశ్రమం అధ్యక్షుడు చిట్టుమల్ల కొండయ్య బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన రాజమణి, రమేశ్, అంజమ్మ తదితరులను ఘనంగా సన్మానించారు. గౌరవాధ్యక్షుడు పాత శేఖర్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తోట లక్ష్మణరావు, గంజి స్వరాజ్ బాబు, ప్రధాన కార్యదర్శి సామ నారాయణ, కోశాధికారి గుడిసె రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు కటకం కిషన్, జిల్లా అంజయ్య, కార్యదర్శులు గుండా వీరేశం, భూపతి, చిరంజీవి, కొమురవెల్లి, ప్రభాకర్, కొమురవెల్లి, అనిల్ కుమార్, రవీందర్, యాంసాను జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'బ్లాక్ డేను జయప్రదం చేయాలి'

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 1: ఈ నెల 3న నిర్వహించే బ్లాక్ డేను రాష్ట్ర వ్యాప్తంగా జయప్రదం చేయాలని రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని సీఐటీయూ ఆఫీసులో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... లకీంపూర్, కెరిలో నలుగురు రైతులు, విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు ఆశీష్‌కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కోశాధికారి బాసిర సంపత్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు గుండేటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీకి తగిన గుణపాఠం తప్పదు'

కలెక్టరేట్, అక్టోబర్ 1: పార్లమెంట్ సభ్యుడిగా కరీంనగర్‌కు ఒరగబెట్టిందేమీ లేకపోవడంతో ప్రజల్లో తగ్గుతున్న ఆదరణను పెంచుకునేందుకే బండి సంజయ్ ఎంఐఎంపై నిందలు వేసి, తన అనుచరుల చేత తప్పుడు ప్రచారానికి పూనుకున్నాడని ఎంఐఎం నాయకులు అంజద్‌ఖాన్, ఫర్హాజ్ అలీ ఆరోపించారు. ఆదివారం నగరంలోని దారుసలాంలో మాట్లాడుతూ, ఇస్లామిక్ జెండా, ఎంఐఎం పార్టీ జెండాకు తేడా తెలియని అజ్ఞానులు బీజేపీ నాయకులు అని ఎద్దేవా చేశారు. తమకు సంబంధంలేని అంశంతో తమ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్న బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 1: జిల్లా కేంద్రంలోని 8వ డివిజన్ అలుగునూర్ మున్నూరు కాపు సంఘ భవనంలో ఆదివారం తిమ్మాపూర్ మండలం ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశం మండలాధ్యక్షుడు మెంగాని రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కన్వీనర్ గంప వెంకన్న నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు సల్ల మహేందర్, పర్లపల్లి మాజీ ఎంపీటీసీ చిందం చంద్రమౌళి, మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు చిందం మల్లేశం, బోనాల సంపత్, ముంజం నారాయణ, జక్కుల రాములు, పెంట రాజయ్య, ఆకుల శ్రీధర్, బండమీది శ్రీనివాస్, శెట్టి మల్లయ్య, నాయకులు కొత్త వెంకన్న, సల్ల కిష్టయ్య, పురంశెట్టి అనోహర్, గుమ్మడి రాజు, సల్ల జితేందర్, ముంజం శ్రీనివాస్, ముంజం కనకయ్య, ఏర్పాటు రాజయ్య, చిందం మల్లేశం, చిందం మహేశ్, బోనాల వెంకటేశ్, చిందం సంపత్, చిందం చంద్రయ్య, చల్ల కనకయ్య, కుల బంధువులు పాల్గొన్నారు. ఈ నెల 15న ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని తీర్మానం చేశారు.

మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశానికి హాజరైన నాయకులు, సభ్యులు